

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త




# అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి



**నెల్లూరు టౌన్ ,జూన్ 17 ,ప్రభాతవార్త** బక్రీదు పర్వదిన పండుగ త్యాగానికి ప్రతీక అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని బారా షహీద్ దర్గా ప్రాంగణం లోని ఈద్గా మైదానంలో సోమవారం జరిగిన బక్రీదు పండుగ ప్రత్యేక ప్రార్ధనలో మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆయనతో పాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ అందరి సహకారంతో త్వరలో బారాషహిద్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి నారాయణ ఈ సందర్భంగా బారాషహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరి సహకారంతో భవిష్యత్తులో బారాషహిద్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. త్యాగానికి ప్రతి రూపమైన బక్రీదు పండుగ అందరి ఇళ్లల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. ముందుగా దర్గాకు విచ్చేసిన ఎంపీ, మంత్రులకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. వారి వెంట జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో పాటు ముస్లిం మత పెద్దలు తదితరులు ఉన్నారు. ముస్లిం మత పెద్ద బక్రీద్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం ముస్లిం సోదరులు ఈద్గా ప్రాంగణంలో ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బక్రీదు పండుగను పురస్కరించుకొని ఈద్గా మైదానంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన దృష్ట్యా ముందస్తుగా కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. మంచినీటి సదుపాయం, వాహనాల పార్కింగ్, వజుఖానాలు, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అలాగే ఈద్గా ప్రాంగణంలో రద్దీ క్రమబద్ధీకరించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కార్పొరేషన్, పోలీసులు సమన్వయంతో బక్రీదు పండుగ ప్రత్యేక ప్రార్ధనలు విజయవంతంగా ముగిస్తాయి.



# త్యాగానికి మారు పేరు బక్రీదు



**నెల్లూరు టౌన్, జూన్ 17, ప్రభాతవార్త** సర్వమానవాళికి మేలు చేస్తూ త్యాగానికి మారు పేరుగా బక్రీదు పండుగను ప్రతి ఒక్కరం భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరం దర్గామిట్టలోని స్వర్ణాల చెరువు బారాషహీద్ దర్గా ప్రాంగణంలో ఈద్గా మైదానంలో సోమవారం బక్రీదు పర్వదిన పండుగ ప్రత్యేక ప్రార్ధనలు విజయవంతంగా జరిగాయి. ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులందరికి బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బక్రీదు పండుగ అంటే తనకు వ్యక్తిగతంగా సెంటిమెంట్ అని, తాను ఎమ్మెల్యే కాకముందు ఓ రాజకీయ కార్యకర్తగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 141 రోజులు ఇంటింటికి మహా పాదయాత్రను పవిత్ర బక్రీదు పర్వదినాన ప్రారంభించానన్నారు.

# రంగనాధుని అశీస్సులో ప్రజలందరూ క్షేమంగా ఉండాలి



**నెల్లూరు,జూన్17 ప్రభాతవార్త-విద్య** రంగనాధుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన రాష్ట్రమంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి లతో కలిసి నగరంలోని స్ధానిక రంగనాయకుల పేటలోని శ్రీ తల్పగిరి రంఘనాధస్వామి వారిని దర్శించుకుని ప్రతే ్యక పూజలు గావించారు. తోలుత వేద పండితులు, అర్చక స్వాములు ఎంపీ, మంత్రులకు పూర్ణకంభంతో ఆలయంలోనికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతు ఇద్దరు మంత్రులతో కలిసి రంగనాధుని దర్శించుకోవటం సంతోషంగా ఉందన్నారు. జిల్లాకు ఇద్దరు ఉద్దండులైన వారిని మంత్రులుగా ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలోనే రాష్టం అభివృద్ధి చెందుతుందని ఆ భగవంతుడు కూడా తలచి కూటమికి భారీవిజయాన్ని అందించా ˆన్నా రు. ఆగిపోయిన అభివృద్ధి పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయనున్నామన్నారు. దేవాదా య శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతు రంగనాధుని ఆలయంలో 100ఏళ్ల చరిత్ర కలిగిన అద్దాల మండపాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఆలయ పడమటి ద్వారం, అభివృద్ధి కార్యక్రమాలను అందరూ సహకారంలో త్వరలోనే పూర్తిచేస్తామన్నారు,. మంత్రి నారాయణ మాట్లాడుతు ఆగిన అభివృద్ధి కార్యాక్రమాలను యుద్ధ ప్రాతి పదికన పూర్తిచేస్తామ న్నారు. ఆలయ పాలక మండలి సభ్యులు, తెలుగు దేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కదిరి నాయుడుపల్లి అడవిప్రాంతంలో పెద్ద పులి కలకలం







మర్రిపాడు,జూన్17,ప్రభాతవార్త : నెల్లూరు-కడప సరిహద్దు ప్రాంతంలోని నెల్లూరు-ముంబాయి రహదారిపై కదిరినాయుడుపల్లి సమీపంలో సోమవారం పెద్దపులి అటవీప్రాంతం నుంచి బయటకు వచ్చి కలకలం రేపింది. బద్వేల్ నుంచి నెల్లూరువైపు వస్తున్న కారుకు అడ్డురావడంతో కారు పులికి తగిలి తీవ్రంగా గాయపడింది. దీంతో పులి తన పంజాతో కారు ముందుభాగంపై దాడి చేసినట్లు సమాచారం . ఈసంఘటన నెల్లూరు జిల్లా మర్రిపాడు సమీపంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు బద్వేల్‌నుంచి5మంది నెల్లూరుకు వస్తుండగా కదిరినాయుడుపల్లి సమీపంలో ఉన్న వెలిగొండ అటవీ ప్రాంతం నుండి పెద్ద పులి ఒక్కసారిగా నెల్లూరు-ముంబాయిరహదారిపైకి రావడం ఈసమయంలో వేగంగా వస్తున్న కారును పులి ఢీకొనడం జరిగింది. దీంతో కారులో ఉన్న ప్రయాణీకులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భీతిల్లారు. అనంతరం పులి పక్కనున్న అడవిలోకి జారుకోవడంతో వీరు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలను బాధితుల నుండి తెలుసుకొని పులి సంచార కదలికలను పరిశీలించారు. ఈసంఘటన ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది.

## మంత్రి లోకేష్‌ను కలిసిన కాంట్రాక్ట్ లెక్చరర్స్ నేతలు



**నెల్లూరు,జూన్17 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్‌ను సోమవారం ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్ ్స అసోసియేషన్ చైర్మన్ కుమ్మరకుంట సురేష్ , కో చైర్మన్ కల్లూరి శ్రీనివాసులులు విజయవాడలో మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మంత్రిని పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. వారు మాట్లాడుతు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో కాంట్రాక్ట్ల లెక్చరర్స్ రైగ్యులరైజేషన్ ప్రక్రియ చివరి దశకు చేరిందని, ఎన్నికల కోడ్ రావటంతో ఈ ప్రక్రియ నిలుపుదల జరిగిందన్నారు. దీనిపై అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించాలన్నారు. 2024-25 సంవత్సరానికి జూనియర్ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల రెన్యువల్ ఉత్తర్వులను మేలోను రావాల్సి ఉండగా రాలేదని, వాటిని త్వరిత గతిన వచ్చేలా చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి అపస్మా నాయకుల విన్నపం



**బుచ్చి జూన్ 17 ప్రభాతవార్త** కోవూరు నియోజకర్గం అపస్మా సభ్యులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అపస్మా జిల్లా నాయకులు నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు అపస్మా సమస్యలపై ఎమ్మెల్యేకి వివరించడం జరిగిందని, ఆమె అందుకు సానుకూలంగా స్పందించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా అపస్మానాయకులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో అపస్మానాయకులు పాల్గొన్నారు.

## శేషవాహనంపైన ఆత్మరామస్వామి వారు





**సంగం జూన్ 17 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మరామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సీతా లక్ష్మణ సమేతుడైన ఆత్మారామస్వామిస్వామి వారు శేషవాహనో త్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని సుగంద పరిమళ పుష్పాలతో అలంకరించారు. ఈకార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం శ్రీవాసవి భజన మండలి చిన్నారులు చేసిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. ఈకార్యక్రమాలకు ఉభయకర్తలుగా మద్దిశెట్టి వెంకటరమణయ్య, జగన్నాధం ఏడుకొండలు, సూరా వెంకటేశ్వర్లు, వేదగిరి భరత్‌కుమార్, పొట్టేపాళెం ప్రసాద్, కీర్తిశేషులు పాటూరు బుజ్జియ్య, భీమతాటి రాము,పగడాలి శ్రీహరి, వ్యవహారించారు.

## త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్



**కావలి, జూన్ 17 ప్రభాతవార్త** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి ముసునూరులోని ఎమ్మెల్యే నివాసానికి పలువురు ముస్లిం సోదరులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారందరికి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడారు. ఇస్లాం ప్రవక్తలలో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటున్నారన్నారు. ప్రవక్తల అచంచలమైన దైవభక్తి, త్యాగనిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవునిపై విశ్వాసంతో, సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు వున్నదాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెబుతుందన్నారు. నియోజకవర్గంలోని ముస్లింలందరూ ఈ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు. నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమణులకు అల్లా ఆశీస్సులు మెండుగా వుండాలని ఎమ్మెల్యే కావ్య తెలిపారు.

## మంత్రి ఆనని కలిసిన ఎంపి వేమిరెడ్డి మంత్రి నారాయణ



**నెల్లూరు, జూన్ 17, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ భేటి అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు సంతపేటలోని ఆనం నివాసానికి వెళ్లి ఆనంని వేమిరెడ్డి, నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతం ఆనం రామనారాయణరెడ్డిని వేమిరెడ్డి, నారాయణ, రూప్ కుమార్ యాదవ్ శాలువాలతో సత్కరించి కంగ్రాట్స్ చెప్పారు. నెల్లూరు సిటీతో పాటు రాష్ట్ర అభివృద్ధిపై వారు సుదీర్ఘంగా చర్చించారు.

## నారాయణలో ఫాస్ట్ ట్రాక్ ఎమర్జెన్సీ సేవలు ప్రారంభం



**నెల్లూరు, జూన్ 17, ప్రభాతవార్త - వైద్యం** నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఫాస్ట్ ట్రాక్ ఎమర్జెన్సీ సేవలను ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. హరీష్ ఆపరేషన్స్ హెడ్ రామారావులు ప్రారంభించారు. సోమవారం ఆ ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగాధిపతి డాక్టర్ ఎస్ గోపాల్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా నారాయణ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ సేవలను మరింత వేగవంతం చేసేందుకు కొత్తగా ఈ ఫాస్ట్ ట్రాక్ ఎమర్జెన్సీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు రోగులకు వేగంగా వైద్య సహాయం అందించేందుకు ఈ ఫాస్ట్ ట్రాక్ ఎమర్జెన్సీ ఎంతో ప్రధానమైందన్నారు. ఇందులో ఆధ్యాత్మిక వైద్య పరికరాలు సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నారు. అనుభవజ్ఞన వైద్య బృందం శిక్షణ పొంది టెక్నిషియన్లు సుశిక్షితులైన నర్సింగ్ సిబ్బంది సేవలతో ఈ ఫాస్ట్ ట్రాక్‌లో రోగులు వచ్చిన గంటలోపు ముఖ్యమైన వైద్య పరీక్షలను నిర్వహించి అందుకు అతను అనుగుణంగా చికిత్సతో అందించబడుతాయన్నారు. రోగులకు వేగంగా సమర్ధవంతంగా వైద్య సహాయం అందించేందుకు ఈ ఫాస్ట్ ట్రాక్ ఎమర్జెన్సీ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని వైద్యులు నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



చేజర్ల జూన్ 17 ప్రభాతవార్త చేజర్ల మండలంలో పలు గ్రామాలలో బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్క రించుకొని సోమవారం ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధ లతో బక్రీద్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ దూరుపల్లి ఈద్గాలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మౌలానా మహబూబాషా ఆద్వ ర్యంలో బక్రీద్ పండుగ ప్రత్యేకతను ముస్లీం సోదరులకు వివరించారు. ప్రార్ధన అనంతరం ముస్లీం సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటు ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం జరిగింది. అలాగే చేజర్ల చిత్తలూరు బోడిపాడు ,పుట్టుపల్లి, మా ముదూ రు, తదితర గ్రామాలలో బక్రిద్ పండుగను ముస్లీంలు ఘనంగా నిర్వ హించారు. ఈకార్యక్రమాలలో ఇమామ్‌లు, ముస్లీం మతపెద్దలు ముస్లీం సోదరులు పాల్గోన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**సీతారామపురం జూన్ 17 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సీతారామపురం, బసిన ేనిపల్లి గ్రామాలలో ముస్లీం సోదరులు బ్రకీద్ వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు. ఈద్గా ప్రాంతంలో ముస్లీం మత పెద్దల సమక్షంలో దైవప్రవక్తను స్మరించు కుంటు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. అనంతరం మత పెద్దలు మాట్లాడుతు బక్రీద్ పండుగ భక్తి ,విశ్వాసం, త్యాగానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో సాటి వారిపై ప్రమాభిమానులు పంచేదుకు ప్రేరణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు పాల్గోన్నారు.

## ఇంటూరిని కలిసిన ఉలవపాడు ఎస్టీ కాలనీ వాసులు



ఉలవపాడు, జూన్ 17, ప్రభాతవార్త కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుని ఉలవపాడు ఎస్టీ కాలనీ పెయింట్ వర్కర్స్ అసోసియేషన్ యూనియన్ యు వకులు, నిరుద్యోగ యువకులు ఎమ్మెల్యేని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమ వారం మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు. అందరి కృషి వల్లే ఇంత గొప్ప విజయం లభించిందని వారితో ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. 20 సంవత్సరాల తర్వా త కందుకూరులో టీడీపీ జెండా ఎగరవేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఉలవపాడు ఎస్సీ కాలనీ యువకులు అన్నారు. ఇంటూరిని కలిసిన వారిలో తొట్టెంపూడి బాబురావు, దారా అవినాష్, ఎద్దు వెంకటే శ్వర్లు, పల్లె వాసు, ఎద్దు కళ్యాణ్, వెలిచర్ల షారోన్, దాసరి శివ, గంగాల చైతన్య, సన్యాసి దేవ ప్రకాష్, దాసరి వసంత్, కంచర్ల రాజేష్, దండ్యాల చిన్న కోటయ్య, దాసరి ఉపేంద్ర తదితరులు ఉన్నారు.

## శ్రీసాయిస్మరణ్ దేవస్ధానం 5 వ వార్షికోత్సవం



సంగం జూన్ 17 ప్రభాతవార్త మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో శ్రీ సాయి స్మరణ్ దేవస్ధానంలో ఈనెల 20న 5 వవార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిచనున్నట్లు నిర్వాహకులు ఆనం ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతు వేకోజామునుండి పూజా కార్యక్రమాలు నిర్వహించన్నుట్లు తెలిపారు. స్వామి వారికి విశిష్టపూజ, హోమం, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మద్యహ్నాం అన్న ప్రసాద వితరణ సాయింత్రం 4 గంటలకు గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. సాయి భక్తులు ఈకార్యక్రమంలో పాల్గోని స్వామి వారి కృపకు పాత్రలు కావాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన కదిరి



**వింజమూరు, జూన్17, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలోని కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ కార్యాలయంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సురేష్‌ను కోరారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బిజెపి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అనంతరం కాకర్ల సురేష్ తో ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకటరంగారావ్ ఎన్‌డిఏ కూటమి విజయానికి చిహ్నంగా ఉసిరి చెట్టును సోమవారం నాటించారు. ఈకార్యక్రమంలో కాకర్ల సునీల్, కాకర్ల వెంకట్, మాలేపాటి మల్లిఖార్జున్, హనుమాన్‌రెడ్డి, మేకపాటి మాల్యాద్రినాయుడు, ఆవుల రోశయ్య, శరత్‌బాబు , మాల్యాద్రి, రమణయ్య, సాయికుమార్, దుర్గయ్య, శ్రీహరి, రాజేష్‌నాయుడు, శ్రీనివాసులు, నరేంద్ర, నాగేంద్ర, వెంకటాద్రి, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ విందులో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు



నెల్లూరు జూన్ 17, ప్రభాతవార్త-వైద్యం బక్రీద్ పండుగను పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ హరనాథపురంలో ఉన్న ఆయన నివాసంలో ఆత్మీయ విందును సోమవారం ఏర్పాటు చేశాడు. ఈ విందుకు నెల్లూరు పార్లమెంటు ఎంపీ, నెల్లూరు జిల్లాలోని ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. వారితోపాటు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు, డిప్యూటీ నగర మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమమే కాకర్ల విజయానికి నాంది



వింజమూరు, జూన్17, ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు అందించిన సంక్షేమం, సేవా కార్యక్రమాలే ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాకర్ల విజయానికి నాందిగా నిలిచాయని టిడిపి లీగల్‌సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావ్ పేర్కొన్నారు. సోమవారం బొమ్మరాజుచెరువులోని టిడిపి కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావ్, ఇతర న్యాయవాదులు కాకర్ల సురేష్‌ను కలిసి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈసందర్భంగా రామారావ్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి తరపున గతంలో బరిలో నిలిచి గెలిచిన ఏ శాసనసభ్యుడికి రాని మెజార్టీ ఈ ఎన్నికల్లో కాకర్ల సురేష్‌కు లభించిందన్నారు. అందుకు కాకర్ల సురేష్ కష్టమే కారణమన్నారు. సురేష్ రెండున్నర సంవత్సరక్రితం కాకర్ల ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి అనేక వృత్తినైపుణ్య శిక్షణా తరగతులు, పేదలకు ఆర్థికసాయం అందించడంతోపాటు ఎన్‌టిఆర్ ఆరోగ్య సంజీవిని రథం ద్వారా ఆరోగ్యసేవలను అందించి ఎంతో మందికి కంటి ఆపరేషన్లు , వినికిడి యంత్రాలు అందించడం అన్నక్యాంటీన్‌తో ఎంతోమందికి ఆకలి తీర్చడం తదితర సేవా కార్యక్రమాలను గుర్తుంచుకొని నియోజకవర్గ ప్రజలు కాకర్లను అభిమానించి విజయం చేకూర్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సుధాకర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన ఏపీటీఎఫ్ నాయకులు



గుడ్లూరు, జూన్ 17, ప్రభాతవార్త కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును సోమవారం ఆయన కార్యాలయంలో కందుకూరు జోన్ ఏపీటీఎఫ్ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. వినతిపత్రం అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. జీవో నెంబరు 117ను రద్దు చేయాలని, సమాంతరంగా తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తరగతులు కొనసాగించాలని, యాప్‌లు తగ్గించాలని, పీఆర్‌సీ ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీ మునీర్ భాష, తోట శ్రీనివాసులు, అర్రెబోయిన వెంకటేశ్వర్లు, టి.బాలకోటయ్య, ఎండీ మెహరాజ్, ఎస్‌ఎం హాబీబ్, టి.చంద్రశేఖర్, టి.బాలకృష్ణ, కే.వెంకటేశ్వర్లు, ఎస్‌కే మధు, కేవీ ప్రసాద్, టి.మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బక్రీదు వేడుకలు

**గుడ్లూరు, జూన్ 17 ,ప్రభాతవార్త** మండల పరిధిలో బక్రీదు పర్వదిన వేడుకలు ముస్లిం మైనార్టీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండలంలోని తెట్టు గుడ్లూరు పడకొండపాడు తదితర గ్రామాల్లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. తెట్టు జమియానా, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనార్టీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవా గుణం అలవర్చుకోవాలని చెప్పారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్భానీని చుట్టు పక్కల వారికి దానంగా అందజేశారు.

## మారుతున్న రాజకీయా ప్రాతినిధ్యాలు

మనుబోలు, జూన్ 17, ప్రభాతవార్త సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అనూహ్య విజయవంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాతినిధ్యాలు భిన్నంగా కనిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండున్నర సంవత్సరం క్రితం స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సీట్లు వైకాపా కైవసం చేసుకుంది. ఇప్పుడు పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగించారు. ఈ పరిస్థితుల్లో శాసనసభ్యులంతా తెలుగుదేశం పార్టీ వారు కాగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైకాపా వాళ్ళు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ ప్రయత్నంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఈనెల 19వ తేదీ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఆయన మనుబోలుకు వస్తే తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అరుదుగా కనిపిస్తున్నారు. మనుబోలు ఎంపీపీ, జడ్పీటీసీ, మనుబోలు బిట్-1, బిట్-2 ఎంపీటీసీలు వైకాపాకు చెందిన వారు కావడం గమనార్హం. అలాగే మనుబోలు సర్పంచ్, ఉప సర్పంచ్ సైతం వైకాపా సభ్యులే. టోటల్‌గా మండల ప్రజాపరిషత్, ఎంపీటీసీలు మండలంలో సర్పంచ్‌లు, వైకాపా వాళ్లే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరో రెండేళ్లలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఎంపీటీసీ, సర్పంచ్‌ల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఇదే గాలి తెలుగుదేశంకు కొనసాగిస్తుందని చెప్తున్నారు. ఇప్పుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వస్తే మండల ప్రజాపరిషత్ సమావేశం నిర్వహిస్తే చుట్టు వైకాపా ప్రజాప్రతినిధులే కనిపిస్తారు. మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఎదురవుతుందని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. భిన్నమైన ఈ రాజకీయ పరిస్థితి రెండేళ్లు కొనసాగవచ్చని చెప్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీదు



మనుబోలు, జూన్ 17, ప్రభాతవార్త మండలంలో ముస్లిం కుటుంబాల వారు సోమవారం త్యాగానికి గుర్తు అయిన బక్రీదు పండుగను ఘనంగా జరుపుకున్నారు. 2024 సంవత్సరాల క్రితం ఇబ్రహీం తన కుమారుడు ఇష్మాయిల్‌ను అల్లా కొరకు బలి ఇవ్వడాన్ని(ఖుర్బానీ) త్యాగానికి గుర్తుగా బక్రీదును జరుపుకుంటారు. ఆనాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా బక్రీదు త్యాగానికి గుర్తుగా అల్లాకు విధేయత చూపే ముస్లింలుగా ప్రత్యేక ప్రార్ధనలు, నమాజ్ చేస్తారు. ఈ ప్రయత్నంలో స్థానిక కోదండ రామపురం బీసీ కాలనీ, హైస్కూల్ వద్ద ఈద్గా మైదానంలో ముస్లిం రెండు గ్రూపులుగా విడిపోయి బక్రీదును జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని అల్లా కొరకు త్యాగం చేసిన ఇబ్రహీంను గుర్తు చేసుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు














ఫోటోలు : నందా మాల్యాద్రి

## ఆలిండియా హ్యూమన్ రైట్స్ కార్యాలయం ప్రారంభం



**బిట్రగుంట, జూన్ 17 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో సోమవారం ఆలిండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎపి స్టేట్ చీఫ్ గంగన్న ప్రారంభించారు. జాతీయ గీతంతో ప్రారం భించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగితే సమాజంలో ఏ విధంగా వ్యవహరించాలో కుప్తంగా వివరించారు. ప్రతి ఒక్కరికి వారి హక్కుల పట్ల, బాధ్యతల పట్ల అవగాహన కలిగి వుండాలని సూచించారు. హక్కుల ఉల్లంఘన జరిగితే ఫిర్యాదు చేస్తే వారికి న్యాయం జరగడంతో పాటు తగిన పారితోషకం కూడా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా దాసరి శివ, సాగర్ కుమార్, షకీలా, మల్లికార్జున, శ్రీనివాస్,ఫణిరావు, దాసరి సునీల్, ఓఆర్‌జి సెక్రటరీ దాసరి తిరుమలరావు, కార్యదర్శి ఎస్.కె.నూరుద్దీన్, సంయుక్త కార్యదర్శి బత్తుల రవిచంద్రలు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



ఉలవపాడు, జూన్ 17, ప్రభాతవార్త మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటుగా మండల కేంద్రమైన ఉలవపాడులో సోమవారం ముస్లిం సోదులు భక్తి శ్రద్దలతో బక్రీద్ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే నూతన వస్త్రాలు ధరించి, ఈద్గా, దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఆ తర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదే విధంగా కరేడు, చాకిచెర్ల, రామాయపట్నం గ్రామాల ముస్లిం సోదరులు ఈద్గా వద్ద మత గురువు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఆయా గ్రామాల ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోగోలులో బక్రీద్ వేడుకలు

**బిట్రగుంట, జూన్ 17 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో సోమవారం త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు.మసీదులలో,ఈద్గా, దర్గా మైదానాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బక్రీద్‌ను పురస్కరించుకుని ముస్లిం స్మశాన వాటిక నందు మృతి చెందిన పూర్వికుల సమాధుల వద్ద కూడా వీరు ప్రార్ధనలు నిర్వహించారు.

## ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వాసిపల్లి శంకర్‌రెడ్డి



కావలి రూరల్, జూన్ 17 ప్రభాతవార్త తాడేపల్లిగూడెంలో జరిగిన ఆంధ్ర విద్యార్థి సంఘం (ఎవిఎస్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వాసిపల్లి శంకర్‌రెడ్డిని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన శంకర్‌రెడ్డి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ క్రియాశీలక విధులు నిర్వహించి పలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కీలకంగా పనిచేశారు. ఎవిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శంకర్‌రెడ్డిని నియమించడంతో పలువురు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. వాసిపల్లి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యత ఇచ్చినందుకు ఎవిఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## కావలిలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



**కావలి రూరల్, జూన్ 17 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని పలు మసీదులలో, ఈద్గాలలో బక్రీద్ పర్వదినం సందర్భంగా సోమవారం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరుల చేత ప్రార్ధనలు జరిపించారు. అనంతరం ఒకర్నొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి గుర్తుగా జరుపుకునే పర్వదినం బక్రీద్. ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని అల్లాహ్ గుర్తించిన రోజు బక్రీద్‌గా జరుపుకోవడం జరుగుతుంది. ఉన్నంతలో తోటి వారికి సాయం చేయాలని శాంతి, సహనం, కరుణతో పాటు ప్రతి ఒక్కరు ప్రేమాభిమానాలు కలిగి వుండాలన్నదే అల్లా ఇచ్చిన సందేశాన్ని ముస్లిం సోదరులు తూచ తప్పకుండా పాటిస్తారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ముస్లింలకు హిందూ సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మసీదు నందు, ఈద్గా నందు మున్సిపాల్టీ వారు పలు వసతులు కల్పించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తిశ్రద్దలతో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



దగదర్తి, జూన్ 17 ప్రభాతవార్త దగదర్తి మండలంలో సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు మసీదులలో, ఈద్గాలలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు మసీదులకు, ఈద్గాలకు చేరుకొని నమాజ్ చేశారు. మతపెద్దలు వారి చేత ప్రార్ధనలు జరిపించారు. ముస్లిం సోదరులకు హిందూ సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు నగదు, బిర్యానీ అందజేశారు.

## గుర్తు తెలియని వ్యాన్ ఢీ
## - మోటార్ సైకిలిస్ట్‌కు తీవ్రగాయాలు



కోవూరు, జూన్17ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారి రామన్నపాలెం గేట్ సమీపంలో శనివారం రాజుపాలెం నుంచి నెల్లూరుకు వస్తున్న మోటార్ సైకిల్‌ను అదే వైపుగా ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యాన్ వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో నెలూరులోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డుకు చెందిన కె. వెంకటేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు తీవ్రగాయాల పాలైన వెంకటేష్ ప్రస్తుతం తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు.

## దక్షిణంపేట కోదండరామ ఆలయం వద్ద ఎమ్మెల్యే కావ్య మజ్జిగ పంపిణీ




**కావలి, జూన్ 17 ప్రభాతవార్త** కావలి పట్టణ దక్షిణంపేట కోదండరామస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ చలివేంద్రంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఆయన సతీమణి లత దంపతుల స్వీయ నిధులతో శనివారం, సోమవారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ బాధ్యులు శేగు శ్రీను తదితరులు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## చీఫ్ విప్‌ను అభినందించిన పెట్రోలియం ట్రేడర్స్ కార్యవర్గం



**కోవూరు, జూన్17ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ చీఫ్ విప్‌గా బాధ్యతలు చేపట్టిన చిన్ననాటి స్నేహితుడు దూళిపాల నరేంద్రను సోమవారం గుంటూరులోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావి గోపాలకృష్ణ, పేరం రవికుమార్‌లు కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి అభినందనలు తెలిపిన అసోసియేషన్ నేతలు



**కోవూరు, జూన్17ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామిని సోమవారం అమరావతిలోని ఆయన సచివాలయంలో జాతీయ అంధుల సమాక్య రాష్ట్ర కార్యదర్శి కోవూరు సాంఘిక సంక్షేమ బలుర వసతి గృహం సంక్షేమాధికారి అయిన జి. వెంకట్రావుతో పాటు జాతీయ అంధుల సమాక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాసరావులు కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు.అమరావతి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## నూరుశాతం వసతి గృహాల అడ్మిషన్లు పూర్తికావాలి



**కోవూరు, జూన్17ప్రభాతవార్త :** జిల్లాలోని 79 బీసీ సంక్షేమ వసతి గృహాలు , 71 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఈ విద్యాసంవత్సరంలో నూరు శాతం అడ్మిషన్లు పూర్తయ్యేలా సంబంధిత శాఖ సంక్షేమాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ బీసీ వసతి గృహాల జిల్లా సంక్షేమాధికారి వై. వెంకటయ్య అన్నారు. కోవూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్ని వసతి గృహాలు ఈ విద్యాసంవత్సరంలో అన్ని వసతులు ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి వసతి గృహంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూతో పాటు ప్రతి నెలా విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జీల కింద 200 రూపాయలను బ్యాంక్ ఖాతాలో వేయడం జరుగుతుందన్నారు. దీంతో పాటు అన్ని వసతి గృహాల్లో ప్రత్యేకంగా ట్యూటర్లు కూడా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి సంక్షేమాధికారి దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యను ఇచ్చిన లక్ష్యాల ప్రకారం పెంచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా బీసీ సాంఘిక సంక్షేమ వసతి గృహాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకో వాలన్నారు. వసతి గృహంలో చేరే విద్యార్థులకు ప్రభుత్వం అందించే అమ్మకు వందనం కూడా వర్తిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## త్యాగానికి ప్రతీకగా.. బక్రీద్



**కోవూరు, జూన్ 17 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ప్రధానఈద్గాలో సోమవారం త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని మసీదులను పూర్తిగా రంగులతో వెల్లవేయించి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి షేక్ జుబేర్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన ఈ బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారని, ధర్మబద్ధంగా మానవతా దృక్పదంతో , దైవభక్తితో సాటి మానవులను ఆదుకోవాలనే ఈ పండుగ యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు.కోవూరులోని ప్రధాన ఈద్గాలో ఇమామ్, ఎస్‌కే షమీమ్, , పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆక్రమించిన స్థలంలో అంబేద్కర్ భవనాన్ని ఏర్పాటు చేయాలి



**కావలి, జూన్ 17 ప్రభాతవార్త** కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన ఇంటి ముందు ఆక్రమించిన 15 కోట్ల రూపాయలు విలువ చేసే స్థలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కావలి పట్టణ జాతీయ రహదారిపై అమృత పథకం పైలాన్ ధ్వంసం చేసిన స్థలంలో పలువురు నేతలతో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి జాతీయ రహ దారిపై ముసునూరు రోడ్డు సెంటర్‌లో కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి భారీ విలాస వంతమైన భవనాన్ని నిర్మించారన్నారు. ఆయన ఇంటి ముందు 15 కోట్ల రూపాయలు విలువ చేసే స్థలాన్ని కబ్జా చేశారన్నారు. ఆ స్థలాన్ని ప్రతాప్‌రెడ్డి స్వచ్ఛందంగా మున్సిపాల్టీకి అప్పజెప్పాలన్నారు. ప్రభుత్వ అధికా రుల అండదండలతో అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలన్నారు. అవసరమైతే తాను ఆ భవన నిర్మాణానికి కొంత నిధులు కూడా ఇస్తానన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసిలకు ఆరాధ్యదైవమైన అంబేద్కర్ భవనం నిర్మించాల న్నారు. వైసిపి నేతలైన కుందుర్తి కామయ్య, కుందుర్తి శీనయ్య, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామ రాజులు దళిత వర్గానికి చెందిన వారని వారే దగ్గరుండి ఈ స్థలంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరించాలని భరత్ కోరారు. తన సోదరుడు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పెద్ద అవినీతి పరుడన్నారు. ప్రజలు ఆయనకు సరైన తీర్పు ఇచ్చి ఇంట్లో కూర్చోపెట్టారన్నారు. కావలి ఎమ్మెల్యేగా మనసు న్న వ్యక్తి, అభివృద్ధి కోరుకునే నాయకుడు కావ్య కృష్ణారెడ్డి అఖండ మెజార్టీతో గెలిచారన్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్పందించి ప్రతాప్‌రెడ్డి ఇంటి ముందు ఆక్రమించిన స్థలంలో అంబేద్కర్ భవనాన్ని నిర్మిం చాలని కోరారు. ఈ భవనం నిర్మించలేకపోతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని భరత్ స్పష్టం చేశా రు. అలాగే కావలి అమృత పథకం పైలాన్‌ను ధ్వంసం చేసిన కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఆనాటి డిఎస్పీ ప్రసాద్ తదితరులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇదే స్థలంలో తిరిగి పైలాన్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు.

## మినీ వ్యాను బోల్తా ...డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



**వరికుంటపాడు,జూన్ 17,ప్రభాతవార్త :** పుచ్చకాయల లోడుతో జాతీయ రహదారి పై వెళ్తున్న మినీ వ్యాను బోల్తా పడిన సంఘటన మండలంలోని రామాపురం గ్రామ సమీపం వద్ద సోమవారం చోటు చేసుకుంది.వివరాల మేరకు ప్రకాశం జిల్లా కనిగిరి నుండి కడప జిల్లా బద్వేలుకు వేగంగా వెళ్తున్న మినీ వ్యాను ప్రమాదవుశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలైయ్యాయి.మినీ వ్యాను లో ఉన్న పుచ్చకాయలు రోడ్డు పై పడడంతో ప్రజలు గుంపులు గుంపులుగా చేరి పుచ్చకాయలను తీసుకువెళ్ళారు.

## తూర్పుపూండ్ల ఘర్షణ కేసులో ముద్దాయిలు అరెస్టు

**సైదాపురం, జూన్ 17, ప్రభాతవార్త** మండల పరిధిలోని తూర్పుపూండ్ల గ్రామంలో ఇటీవల వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య జరిగిన ఘర్షణ కేసులో సోమవారం ఎస్సై విజయ్‌కుమార్ ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ రాత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆ గ్రామంలోని టీడీపీకి చెందిన కొంతమంది నాయకులు విజయోత్సవ ర్యాలీ చేస్తూ డీజే పెట్టుకున్న జరుపుతూ ఉండగా ఈ నేపథ్యంలో వైసీపీ, టీడీపీకి చెందిన కొంత మంది ఇరు వర్గాలకు జరిగిన ఘర్షణ నేపథ్యంలో డీజే, ట్రాక్టర్, సామాగ్రిని తగలబెట్టి వాహనం అద్దాలను పగలగొట్టిన కేసులో తవరపు వెంకటసుబ్బయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసులోని ఏ4 ముద్దాయి అయిన దుత్తలూరు శివకుమార్ తండ్రి వెంకటరమణయ్య, ఏ6 ముద్దాయి అయిన గోగినేని రామయ్య తండ్రి సీతారామయ్య అను ముద్దాయిలను నేరం చేసినట్లు రుజువు అయినందున సోమవారం అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. దీంతో వీరిని గూడూరు కోర్టుకు హాజరుపరచడం జరిగిందని,ఈ కేసులో 8మంది ముద్దాయిలను చేర్చగా మిగతా ఆరు మందిని త్వరలో అరెస్టు చేస్తామని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

## జిజిహెచ్‌లో రక్తపింజర కాటు
### చికిత్స పొందుతున్న పారిశుద్ధ్య కార్మికురాలు గతంలో పాము కాటుతో ఒక కార్మికురాలు మృతి



**నెల్లూరు, జూన్ 17, ప్రభాతవార్త - వైద్యం** దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (పెద్దాస్పత్రి)లో రత్నమ్మ అనే ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికురాలిని అత్యంత విషపూరితమైన రక్తపింజర అనే పాము కాటేసింది. ప్రస్తుతం ఆమె ఐసీయులో చికిత్స పొందుతోంది. వివరాల్లోకి వెళ్లితే రోజువారి విధుల్లో భాగంగా ఆ కార్మికురాలు సోమవారం డ్యూటీకి వచ్చింది. సంబంధిత సూపర్‌వైజర్ మెడికల్ కళాశాల అవరణంలో గడ్డిని తొలగించే పనిని అప్పగించారు. దీంతో రత్నమ్మ గడ్డిని తొలగగిస్తుండగా అక్కడ ఉన్న రక్తపింజర పాము ఆమె చేతి వేలిని కాటేసింది. భయాందోళనకు గురైన ఆమె కేకలు వేయగా సహచర సిబ్బంది వచ్చి ఆమెను అక్కడే ఉన్న ఆసుపత్రి క్యాజువాలిటీలో చేర్చారు. డాక్టర్ ప్రాథమిక వైద్యం అనంతరం ఐసియులో చేర్చి వైద్య సేవలు అందిస్తున్నారు. ఆసుపత్రిలో ఉన్న కొన్ని పరీక్షలు చేశారు. ఈసిజీ చేశారు. అనంతరం ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ అయిన ఎజైల్ గ్రూప్ మేనేజర్ కొండయ్య మరి కొన్ని రక్త పరీక్షలను బయట ల్యాబోరేటరిలో చేయించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**- గతంలో పాము కాటుకు ఒ కార్మికురాలు మృతి** సంవత్సరం క్రితం ఇలాగే ఒక పారివుద్ధ్య కార్మికురాలు పెద్దాస్పత్రి ఆవరణంలో గడ్డి కోస్తుండగా పాము కాటుకి గురైంది. తర్వాత భయాందోళనకు, వత్తిడికి లోనైంది. ఒరెండో రోజు మృతి చెందింది. ఈ సంఘటన అప్పట్లో ఆసుపత్రిలో సంచలనం రేకెత్తించింది. ఆమె మృతి చెందడం, ఔట్ సోర్సింగ్ కార్మికురాలు కావడంతో ఆమె కుటుంబం వీధిన పడింది. ఏజెన్సీ ఎజైల్ సంస్థ మిత్రులు సుమారు లక్షరూపాయిలు మాత్రమే ఆమెకు సాయం అందించారు. అందువల్ల ఇలాంటి విషాధ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**- పెస్ట్ కంట్రోల్ వైఫల్యం** ఆసుపత్రిలో పాములు లేకుండా, చెదపురుగులు పట్టకుండా, ఎలుకలు లేకుండా చూసే బాధ్యత ఫెస్ట్ కంట్రోల్‌దే. ఫెస్ట్ కంట్రోల్ కాంట్రాక్టును పొందిన వ్యక్తికి ప్రభుత్వం సంవత్సరానికి సుమారు 50 లక్షల రూపాయిలు చెల్లిస్తోంది. అయితే కాంట్రాక్టు పొందిన వ్యక్తి నిబంధనలు గాలికొదిలేశారు. మందును స్ప్రే చేయడం మినహా మిగతా ఏమి చేయడం లేదనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఎలుకలు పట్టేందుకు బోనులు పెట్టాలి, ఆవరణం అంతా తిరుగుతూ పాముల నివసించేందుకు అనువైన పుట్టలు,బొరియలు ఉండే వాటిని లేకుండా చేయాలని, బొద్దింకలు, ఇతర చెదపురుగులు చేరకుండా మందులు వాడాలి. ప్రతి నెల లక్షల్లో బిల్లులు పొందుతున్నప్పటికి నెలకు రూ. 50 వేలు కూడా పెస్ట్ కంట్రోల్‌కు ఖర్చు పెట్టడం లేదని విమర్శలు జోరందుకున్నాయి. నిబంధనల మేరకు సరపడా ఉద్యోగులను నియమించలేదని తెలుస్తోంది. అయినప్పటికీ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆ ఏజెన్సీకు మార్పులు చేస్తున్నారు. అందువల్లనే ఫెస్ట్ కంట్రోల్ పనులు సరిగ్గా జరగక కార్మికులు తమ ప్రాణాలు పణంగా పెడుతున్నారని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా లోపాలు సరిదిద్దాలని కోరుతున్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావు ను కలిసిన ఎస్వీబిటి ట్రావెల్స్ నాగరాజు



**వరికుంటపాడు,జూన్ 17,ప్రభాతవార్త** :కందుకూరు శాసన సభ్యలు ఇంటూరి నాగేశ్వరరావు ను ఎస్వీబిటి ట్రావెల్స్,కందుకూరు ఎస్ఎల్‌సి గ్యాస్ ఏజెన్సి యజమాని,వరికుంటపాడు మండల టీడీపీ నాయకులు మాధవరపు నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటూరి ని పూలమాలలు,శాలువలతో ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా మాధవరపు నాగరాజు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో శాసన సభ్యునిగా ఇంటూరి నాగేశ్వరరావు విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఇంటూరి ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ది చెందుతుందని అన్నారు.సౌమ్యుడు,స్నేహశీలి అయిన ఇంటూరి నాగేశ్వరరావు విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమములో మండల యువనాయకుడు ఆరికొండ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్ధనలు



**అనుమసముద్రంపేట,జూన్17,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ప్రముఖపుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయబేరసూల్ దర్గా ఆవరణలో ని మదీనా మసీదులో తాగ్యాలకు ప్రతీకైన బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థనలను నిర్వహించారు. ఈసందర్భంగా మత గురువు ఇమామ్ బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని అప్పుడే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవచ్చని త్యాగాలకు ప్రతీకైన బద్రీద్ పండుగను జరుపుకోవాలని తమకు ఉన్నవాటిలోనే ఇతరులకు కొంచెం పంచిపెట్టే ధాత ృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలగజేస్తుందని ఇమామ్ తెలిపారు. అనంతరం ప్రనత్యేక నమాజ్‌చేసి స్థానిక దర్గాలో ప్రనత్యేక సలాములు పాడి ప్రార్థనలు నిర్వహజంచారు. పండుగ సందర్భంగా దర్గాలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఆదేశాల మేరకు దర్గా ఇఒ మహ్మద్ హుసేన్ ప్రత్యేక ఏర్పాట్లను చేయించారు. దర్గా మసీదు ప్రాంగణంలో ప్రత్యేక షామియానాలు, ఫ్యాన్లు, చల్లటి తాగునీరు, స్రపత్యేక అన్నదానం తదితర వాటిని ఏర్పాటు చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే స్థానికంగా ఉన్న మరో మసీదు మహబూబియా మసీదులో బక్రీద్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో నిర్వహజంచారు. పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి మసీదుల వైపు పయనించారు. ఈసందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సేవా తత్పరుడు నిర్మల్ కుమార్




**నెల్లూరు,జూన్17 ప్రభాతవార్త-విద్య** సవాజ సేవ చేయటంలో , పేదలను ఆదుకోవటంలో నిర్మల్ కుమార్ ఆదర్శప్రాయుడని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక కొండాయపాళెం బైండింగ్‌హోప్‌చర్చి లో నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో 200మంది పేద వ్యాధి గ్రస్తులకు న్యూట్రీషియన్ ఆహారాన్ని, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గునుకుల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతో సేవా భావం కలిగిన మహోన్నత వ్యక్తి నిర్మల్ కుమార్ అని కోనియాడారు. యేసుక్రీస్తు, సాయి బాబా మానవ రూపంలో పేదలకు సేవ చేస్తూ ప్రజల్లో తిరిగారని భక్తులు విశ్వసిస్తారని, ప్రస్తుతం అనేక మంది పేదవారికి ఉపకారాలు చేస్తూ నిర్మల్ కుమార్ కూడా వారి హృదయాల్లో అలాగే చిరస్థాయిగా నిలిచిపోయ్యారన్నారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం కూడా సుమారు 200మంది కుటుంబాలకు నిత్యావసరాలను పంపినీ చేయటం గర్వకారణమన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తరువాత పేదలకు సేవ చేస్తా అని హామీ ఇచ్చిన నిర్మల్ కుమారు ఆ మాటను నెరవేర్చుతూ న్యూట్రీషియన్ ఆహారాన్ని పంపిణీ చేశారన్నారు. తాముకూడా ఆయన బాటలో సేవా కార్యక్రమాలు చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.అనంతరం ముఖ్యఅతిధులను శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర నేత ఏ.జయప్రకాష్, సాస్టర్ రమ , కాంత్రి, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్



**వింజమూరు,జూన్17,ప్రభాతవార్త :** త్యాగం , అంకిత భావాలను మేల్కొ లిపే పండుగ బక్రీద్ అని సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ పేర్కొన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు స్వీట్లు తినిపించారు. శ్రీహజరత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ అని, ఇబ్రహీం స్ఫూర్తిగా పేదల ఆనందమయమైన జీవనం కోసం ఒకరినొకరు సహకరించు కుంటూ సమిష్టిగా త్యాగమయ సమా జాన్ని నిర్మించుకుంటూముస్లిం సోదరులు ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రసూల్, సుభాని, రఫీ, సల్మాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వైభవంగా చెన్నకేశవ, వీరాంజనేయస్వామి దేవస్థాన వార్షికోత్సవం



**బిట్రగుంట, జూన్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థాన సంపూర్ణ జీర్ణోద్ధరణ అనంతరం 19వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు వేదగిరి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నవగ్రహ దర్శన సహిత విష్ణు హోమం, శాంతి హోమం, శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వాముల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. వార్షికోత్సవానికి నిర్వాహకులుగా బచ్చు కృష్ణకుమార్,సంధ్య దంపతులు వ్యవహరించగా శాంతి హోమానికి గనిపినేని నాగరాజు కుటుంబ సభ్యులు, కళ్యాణోత్సవానికి చక్కా నారాయణ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కళ్యాణోత్సవ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా తిలకించారు.

## కసుమూరు దర్గాలో ఎమ్మెల్యే సోమిరెడ్డి పూజలు



**వెంకటాచలం జూన్ 17 ప్రభాతవార్త :** దక్షణ భారత దేశంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన కసుమూరు మస్తాన్‌వలీ దర్గాను సోమవారం సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దర్శించుకున్నారు.సర్వేపల్లి శాసన సభ్యులుగా విజయ సాదించడంతో బక్రీద్ సందర్భంగా మస్తాన్‌వలీను దర్శించుకున్నారు.మేళా,తాళాలు,మంగళ వాయిద్యాలు నడుమ,దర్గా ముజావర్లు,స్దానిక టిడిపి నాయకులు,గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.దర్గాలో సోమిరెడ్డి పేరిటి ముజావర్లు ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించి శాలువతో సన్మానించి తీర్ద ప్రసాదాలు అందజేశారు.సోమిరెడ్డి మాట్లడుతూ దర్గా అభివృద్దికి తన వంతు సహయ సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు.భక్తులకు బోజనం ప్యాకేట్లు,పంపిణి చేశారు.అక్కడ ముస్లీము సోదరణలను స్దానిక నాయకులను పేరుపేరునా సోమిరెడ్డి ఆప్యాయంగా పలకరిం చారు.ఈ కార్యక్రములో గుమ్మడి రాజా యాదవ్,కుంకాల నాగేంద్ర ప్రసాద్,రావూరి రాదా కృష్ణనాయడు,మావిళ్లపల్లి శ్రీ నివాసులునాయడు,కుంచె శ్రీనివాసులు యాదవ్,మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## పేదప్రజల సంక్షేమమే కాకర్లకు విజయం



**ఉదయగిరి,జూన్17,ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని బొమ్మరాజు చెరువుపల్లి గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఉదయగిరి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధిరెడ్డి రామారావు మర్యాదపూర్వకంగా నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను కలిసి శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎవరికీ రానటువంటి అత్యధిక మెజార్టీ నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు వచ్చిందని అందుకు తన కష్టమే తనకు విజయం చేకూర్చిందన్నారు.నియోజకవర్గంలో రెండున్నర ఏళ్ళ క్రితం వచ్చి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు యువతీ,యువకులకు వృత్తి,విద్యా,నైపుణ్యం, శిక్షణ తరగతులు పేద,బడుగు,బలహీన వర్గాలకు మైనార్టీలకు ఆపదలో ఉన్న అభాగ్యులకు ఎందరికో తనవంతు ఆర్థిక సహాయం అందించడం,అలాగే ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలు అదించడం,అవ్వతాతలకు కంటి ఆపరేషన్లు,చెవిటి మిషన్లు ఇలా అనేక విధాలుగా చేసినటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలు గుర్తుంచుకుని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు.నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఆయనపై విశ్వాసం చూపించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలరని విశ్వసిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,తులసీరామ్,న్యాయవాధులు సుధాకర్ తదితరులు పాల్గొని నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్లను ఘనంగా సత్కరించారు.

## బీద రవిచంద్ర కు ఘన సత్కారం



**వరికుంటపాడు,జూన్ 17,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బీసీ డిక్లరేషన్ ద్వారా బీసీ లకు అండగా నిలిచేందుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ ను వరికుంటపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడు మానం కొండలరావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు,శాలువ,బోకె అందించి ఘనంగా సత్కరిం చారు.అలాగే మాజీ జెడ్పి చైర్మన్,టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చెంచలబాబు యాదవ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ను వరికుంటపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడు మానం కొండలరావు యాదవ్ కలిసి శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వరికుంటపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడు మానం కొండలరావు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తోనే బీసీ లకు సమన్యాయం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను కలిసిన టీడీపీ నాయకులు



**సైదాపురం, జూన్ 17, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన కురుగొండ్ల రామకృష్ణను సైదాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వెంకటగిరిలోని తెలుగుగంగ గెస్ట్‌హౌస్‌లో సోమవారం ఆయనను కలిశారు. మండల పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, తిరుపతిరైతు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, మండల సీనియర్ నాయకుడు పెమ్మసాని దిలీప్‌చౌదరి, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రాజు, మండల రైతు అధ్యక్షుడు కేపీ రాజు తదితర నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను భారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పలు సమస్యలు పరిష్కరించేందుకు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి, గ్రామ స్థాయిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు, తిరుపతిఆర్గనైజింగ్ సెక్రటరీ వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, సైదాపురం గ్రామ నాయకులు వరిగొండ సురేంద్ర, మండల యూత్ అధ్యక్షులు పద్దాల కిరణ్‌కుమార్ యాదవ్, వసంతలక్ష్మీ, శ్రీనివాసులునాయుడు, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, జూన్17ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడులోని ఈద్గా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. సోమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దర్గా అభివృద్ధికి తమవంతుగా ప్రత్యేక కృషి చేస్తామన్నారు. తన గెలుపుకు ముస్లిం సోదర, సోదరీమణులు ఎంతగానో కృషి చేశారని, వారి కుటుంబ సభ్యురాలిగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, పార్టీ సీనియర్ నేతలు కోదూరు కమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, అశోక్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, బల రవి, గాదిరాజు అశోక్‌కుమార్, మదన్‌రెడ్డి ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, దార్ల శ్రీనివాసులు నాయుడు, మైనార్టీ టీడీపీ ఉపాధ్యక్షుడు ఎస్‌కే జమీర్, జహంగీర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే నాసిర్, సయ్యద్ మసూద్, సాధిక్, వెంకటేశ్వర్లు, ఫిరోజ్‌ఖాన్, ముస్లిం మత పెద్దలతో పాటు జనసేన నేతలు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, ముల్లా మున్వర్‌బాషా, బీజేపీ నేతలు రాఘవేంద్రరావు, సుబ్బారావు, పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు ఉన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం



**కోవూరు, జూన్17ప్రభాతవార్త :** త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరీ సోదరీమణులు సుఖ సంతోషాలతో గడుపుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినంసందర్భంగా సోమవారం కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని గురున్‌షావలి దర్గాను ఆమె సందర్శించి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను ఎన్నికల ప్రచారం ప్రారంభించే సమయం రంజాన్ మాసం కావడం తన అదృష్టంగా భావించానన్నారు. ఆ సమయంలో కోవూరు నియోజకవర్గంలో అనేక మసీదులు, దర్గాలు సందర్శించానని ముస్లిం సోదర, సోదరీమణుల ఆశీస్సులతో, అల్లా దయతో తాను ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించానన్నారు. ఇంతటి ఘన విజయం సాధించేలా సహకరించిన ముస్లిం సోదర సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈ ప్రార్థనలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అల్లా ఆశీస్సులు కోవూరు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ ఈద్గా మైదానాన్ని ఇంత చక్కగా ఏర్పాటు చేసిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈద్గాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, పార్టీ సీనియర్ నేతలు లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, కోదూరు కమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, అశోక్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్,మాజీ బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, దండి సతీష్, మల్లికార్జున్‌రెడ్డి, మదన్‌రెడ్డి బల రవి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, దార్ల శ్రీనివాసులు నాయుడు, మైనార్టీ టీడీపీ ఉపాధ్యక్షుడు ఎస్‌కే జమీర్, జహంగీర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే నాసిర్, సయ్యద్ మసూద్, సాధిక్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఫిరోజ్‌ఖాన్, ముస్లిం మత పెద్దలతో పాటు జనసేన నేతలు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, ముల్లా మున్వర్‌బాషా, బీజేపీ నేతలు రాఘవేంద్రరావు, సుబ్బారావు, పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు ఉన్నారు.

## మంత్రి రామనారాయణ రెడ్డిని కలిసిన మాతంగి కృష్ణ



**నెల్లూరు, జూన్ 17, ప్రభాతవార్త – వైద్యం:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని సోమవారం నగరంలోని స్థానిక సంతపేటలో ఉన్న ఆయన నివాసంలో, రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కృష్ణతో పాటు మోటుపల్లి బాలకృష్ణ యాదవ్, కొత్త చిన్న, ఆంజనేయులు, యద్దల ప్రసాద్ మళ్లీ సుబ్బరాయుడు, గురవయ్య తదితరులు ఉన్నారు.

## శ్రీవెంగమాంబ బ్రహ్మోత్సవాలకు కాకర్లకు ఆహ్వానం



**వింజమూరు,జూన్17,ప్రభాతవార్త :** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న శ్రీవెంగమాంబతల్లి బ్రహ్మోత్సవాలకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను తమ కార్యాలయంలో సోమవారం ఆలయ ప్రధానార్చకులు పెద్ద భద్రయ్య ఆహ్వానించారు. ఈనెల 24నుండి ప్రారంభమయ్యే అమ్మవారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని , పూజల్లో పాల్గొనాలని వారు కోరారు. ముందుగా కాకర్ల సురేష్ విజయం సాధించడం పట్ల ఆలయ ప్రధానార్చకులు పెద్ద భద్రయ్య అమ్మవారి అక్షింతలతో దీవించి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అమ్మవారి చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహూకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ మహేష్, ఆలయ సిబ్బంది పచ్చవ వెంగయ్య, బిజెపి నాయకులు మేకపాటి మాల్యాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీదు పండుగను ఘనంగా నిర్వహించిన ఉదయగిరి ముస్లిం సోదరులు



**ఉదయగిరి,జూన్17,ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని ఈద్గాలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీదు పండుగను జరుపుకున్నారు. దాతృత్వానికి మారుపేరుగా నిలిచే బక్రీదు పండుగ పేదలకు తమకు ఉన్నదానిలో పంచిపెట్టడం వారు సంతోషంగా ఉండేటట్లు చూసుకోవడం లాంటి కార్యక్రమాలు జరిగే బక్రీదు పండుగ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు ఉత్సాహంగా జరుపుకున్నారు.ఉదయగిరిలోని ఈద్గాలో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.అల్లా ప్రతి ఒక్కరిని చల్లగా చూడాలని ఎలాంటి భేషజాలు లేకుండా ప్రజలందరూ శాంతి సౌభాగ్యాలతో విరజిల్లాలని సంతోషకరమైనబక్రీదు పండుగ రోజును పేదలను ఆదుకోవాలని మత పెద్దలు ఈ సందర్భంగా కోరారు.సామూహిక ప్రార్థనల్లో నిర్వహించిన అనంతరం అక్కడ ఉన్న పేదవారికి పండ్లు పంచిపెట్టారు.ఈద్గాలో జరిగిన ఈ బక్రీదు పండుగ సందర్భంగాముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా తగిన ఏర్పాట్లు ఉదయగిరి సి.ఐ వి.గిరిబాబు తమ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జూన్ 17 ప్రభాతవార్త :** బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని ఖాజనగర్‌లో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మసీదులో ప్రత్యేక ప్రార్దనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె ముస్లీం సోదరులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ముస్లీం మత పెద్దలు బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. త్యాగానికి నిర్వచనం బక్రీద్ పండుగ అని వారు వివరించారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య,వింజం రామానాయుడు, బచ్చాభాయి,షేక్ ఫర్వీనా, షబ్బీర్,సర్దార్, అక్తర్, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, తాళ్ళ నరసింహస్వామి,వల్లూరు శ్రీనివాసులు,జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, నెల్లూరు దయాకర్‌రెడ్డి,మైనార్టీనాయకులు,మతపెద్దలు తదితరులు పాల్గోన్నారు.

## భగవంతుడు అంతా వున్నాడని సాటిన అవతారం..నృసింహావతారం

### ...శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్నజియార్ స్వామి



**పెంచలకోన(రాపూరు),జూన్15ప్రభాతవార్త :** భగవంతుడు సర్వాంతర్యామి అని ఆయన అన్ని చోట్ల వుంటాడని తెలియచెప్పిన అవతారమే నృసింహావతారంఅని శ్రీశ్రీశ్రీ త్రిధండి రామానుజ చిన్నజియ్యార్ స్వామి తెలిపారు. చిన్న జియ్యార్ స్వామి సోమవారం పెంచలకోనలోనిశ్రీ పెనుశిల లక్ష్మీనృసింహా స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించుకోని పూజలునిర్వహించారు. కోనకు వచ్చిన చిన్న జియ్యార్ స్వామికి ఆలయ అర్చక స్వాములు,వేదపండితులు ఆలయ మర్యాదలతోపూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్నజియ్యార్ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తూభగవంతుడు అంతా వ్యాప్తి చెందివున్నాడు అని చాటి చేప్పేందుకు స్తంభంలో నుండి ఉధ్భవించిన అవతారంన్రసింహ అవతారమన్నారు. భరత దేశంలో ఎంతో శక్తివంతమైన క్షేత్రంగా పెంచలకోన బాసిలుతున్నట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట ఆలయ ఉప కమీషనర్ జె.విజయసాగర్ బాబు, ఆలయ సిబ్బంది, తదితరులున్నారు.

## మంత్రి ఆనంను కలిసిన బిజెపి నేతలు



**చేజర్ల జూన్ 17 ప్రభాతవార్త :**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మంత్రి నివాసంలో సోమవారం చేజర్ల మండల బిజెపి నాయకులు బత్తల కృష్ణయ్య, గుండాలవిజయబాస్కర్‌రెడ్డి,కుంకు బాలయ్యానాయుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రిని శాలువాలతో సత్కరించి పూలబొక్కేలు అందజేశారు. ఈకార్యక్రమంలో వారి వెంట బిజెపినాయకులు,కార్యకర్తలున్నారు.

## శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి అశీర్వాధ బలంతోనే రాజకీయ ఎదుగుదల.రాష్ట దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం



**పెంచలకోన(రాపూరు),జూన్17ప్రభాతవార్త :** తాను నాలుగు దశాబ్దాలుగా రాజకీయంగా ఎదిగేందుకు శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీఅమ్మవారి ఆశీర్వధ బలంతోనే సాధ్యం అయ్యిందని రాష్ట దేవాదాయ.ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణండ్డి తెలిపారు. సోమవారం ఆయన రాష్ట దేవాదాయ.ధర్మదాయ శాఖమంత్రి హోదాలో తొలిసారిగా పెంచలోనలోనిశ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవార్లను వెంకటగిరి శాసనసభ్యుడు కురుగోండ్ల రామకృష్ణతోకలసి దర్శించుకున్నారు. కోనకు వచ్చిన మంత్రి ఆనం, ఎమ్మెల్యే కురుగోండ్లకు ఆలయ అధికారులు,అర్చక స్వాములుఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం వారు స్వామి,అమ్మవారు,అంజనేయ స్వామికి పూజలునిర్వహించారు. స్వామి వారి ఆస్థాన మండపంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, ఎమ్మెల్యే కురుగోండ్లరామకృష్ణకు ఆలయ వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి స్వామి వారి తీర్ధ ప్రసాదాలనుఅందించారు. వీరి వెంట ఆలయ డిప్యూటీ కమీషనర్ విజయ సాగర్ బాబు,ప్రధానార్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి, జిల్లా అటవీశాఖాధికారి చంద్రశేఖర్, నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, దందోలువెంకటేశ్వర రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, పీర్ల సోమయ్య యాదవ్,చల్లా రఘురామి రెడ్డి, షేక్ ముక్తియార్, ఖాజా మోహిద్దిన్,కూకాటి పెంచలయ్య, తూమాయి సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్, మాజీ యంపీపీ ఇసళ్ల సూర్య ప్రకాష్‌యాదవ్, కూనిపోగు కన్నయ్య, ప్రసాద్ రెడ్డి, చంద్రా రెడ్డి, శంకర నారాయణ రెడ్డి, మాధవ రెడ్డి, వెంకటగిరిరూరల్ యంపీపీ తంబిరెడ్డి తనుజా రెడ్డి, నియోజకవర్గంలోని పలు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులువున్నారు.

## భక్తిశ్రద్దలతో బక్రీద్ పండుగ వేడుకలు.



**కొడవలలూరు ప్రభాతవార్త:** త్యాగానికి, సత్యానికి ప్రతీక బక్రీద్ పర్వదినం మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సహోదర భావాన్ని అందరు అనుసరిదంచాలని కోరుకుంటూ ఈ సందర్భంగాముస్లీం సోదరులందరు బక్రీద్ పర్వదిన జరుపుకుంటారు.కొడవలూరు మండలంలో సోమవారం ఈద్‌గా వద్ద ముస్లీంసోదరులు భక్తిశ్రద్దలతో నమాజ్ మత పెద్దల సమక్షంలో ప్రార్ధనల్లో పాల్గోన్నారు. ప్రార్ధన అనంతరం వారు సండుగ సంతోషాని ఒక్కరితో ఒకరు ఆలింగనం ద్వారా పండుగ శుభకాంక్షలు తెలియజేసుకున్నారు.